**SAS GOVERNMENT DEGREE COLLEE, NARAYANAPURAM**

# Departmental level extension activities for the academic year 2019-20

## DEPARTMENT OF PHYSICS

Title of the activity: MURTI RAJU BIRTH ANNIVERSARY CELEBRATIONS

Date : 16.12.2019

Name of the Resource person: Dr B V Tirupanyam, INCHARGE PRINCIPAL

No.of lecturers participated: ALL

No.of students participated: 200

**Brief report on the activity:**


The Department of Physics Organised a programme MURTI RAJU BIRTH ANNIVERSARY CELEBRATIONS at Department of Physics, SAS Government Degree college, Narayanapuram on 16.12.2019. The main objective of this programme remembering the founder of this institution and He build five government degree college in this district were he build this institutes are in rural areas of West Godavari district.

పాఠశాలల విద్యార్థులకు చాక్లెట్స్ పంచి పెట్టారు.

## మూర్తిరాజు సేవలు మరువలేనివి

**ఉంగుటూరు:** మూర్తిరాజు నిస్వార్థంగా సేవలు అందించిన మహోన్నతుడు అని పలువురు వక్తలు అన్నారు. ఎన్నో విద్యా సంస్థలు స్థాపించిన మహానుభావుడని కీర్తించారు. తన 1800 ఎకరాలు అమ్మేసి విద్యా సంస్థలు ఏర్పాటు చేశారని కొనియాడారు. నారాయణపురంలోని అరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మూర్తిరాజు జయంతి జరిపారు. కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు సీతారామాంజనేయరాజు మూర్తిరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ తిరుపాణ్యం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి ఎ.బుచ్చిరాజు, వీఎస్ఎన్ రజా, పీడీలు ఆదిరెడ్డి సత్యానారాయణ, నతానియేలు, అప్పసాని శేషగిరిరావు, బొమ్మిడి అప్పారావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సోమశేఖర్ పాల్గొన్నారు.

సాక్షి Tue, 17 December 2019
https://epaper.sakshi.com/c/46954











శ్రీ అరవింద శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల
నారాయణపురం
ఉంగుటూరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా

ప్రముఖ గాంధేయవాది,సర్వోదయ నాయకుడు రాష్ట్రములో 68 విద్యాలయములు స్థాపించిన విద్యాదాత,
మాజీ మంత్రి గాంధీహిల్ ఛైర్మన్, గాంధీ స్మారక నిధి ఛైర్మన్ (ఆంధ్రప్రదేశ్)1952 నుండి 1982 వరకు 6 సార్లు యం.యల్.ఏ. గాను,
రాష్ట్ర కేబినేట్ మంత్రి గాను, దేవాదాయ, ధర్మాదాయ, మార్కెటింగ్,వైద్య మంత్రిత్వ శాఖలను నిర్వహించిన
శ్రీ చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాద మూర్తిరాజు గారు
వారి తండ్రి చింతలపాటి బాపిరాజు ధర్మసంస్థ ద్వారా నిర్మించిన విద్యాలయములు
డిగ్రీ & జూనియర్ కాలేజీలు :
జనరల్ హైస్కూల్స్


శ్రీ అరవింద శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల
నారాయణపురం
ఉంగుటూరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా




శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల
నారాయణపురం
ఉంగుటూరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా

ఈనాడు
epaper.eenadu.net

# ఉంగుటూరు

## ఘనంగా క్రిస్మస్ ఆరాధన

**వీరపురం (ఉంగుటూరు), న్యూస్‌టుడే:** ఏసుక్రీస్తు క్రిస్మస్ ఆరాధన పండ గను స్థానిక షారోను ప్రేయర్ మినిస్ట్రీస్ చర్చిలో ఆదివారం రాత్రి సంఘ కాపరి, జిల్లా పాస్టర్ల అసోసియేషన్ (డీపీఏ) కార్యదర్శి రొక్కాల నాగబుజ్జి అనంతలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డీపీఏ గౌరవ అధ్యక్షుడు డేవిడ్, అధ్యక్షుడు కె.జాజిరాజు క్రీస్తు సందేశాన్ని ఇచ్చారు.

# ఘనంగా మూర్తిరాజు శత జయంతి ఉత్సవాలు

**గణపవరం, న్యూస్‌టుడే :** సర్వోదయ నాయకుడు, గాంధేయవాది, విద్యాదాత, మాజీమంత్రి చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాద మూర్తి రాజు శతజయంతి ఉత్సవాలు గణపవరంలో సోమవారం ఘనంగా జరిగాయి. సభా ప్రాంగణం వద్ద మూర్తిరాజు ఫొటో గ్యాలరీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సర్వోదయ నాయకులు ఇందుకూరి ప్రసాదరాజు, అల్లాడి రామకృష్ణ, ఆర్‌వి ఎస్ రాజు, చర్ల విదుల, చర్ల మృదుల, సాగిరాజు జానకి రామరాజు, జల్లెల్లమూడి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

**పత్తేపురం(నిడమర్రు), న్యూస్‌టుడే:** పత్తేపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మాజీ మంత్రి చింతలపాటి వరప్రసాదమూర్తిరాజు శత జయంతి ఉత్సవాల సందర్భంగా సోమవారం జాతీయ నాయకుల వేష ధారణలతో ఆకట్టుకున్నారు. అల్లూరి సీతారామరాజు, మూర్తిరాజు, గాంధీ, అంగ్లేయుల వేషధారణలతో అలరించారు.

**నారాయణపురం (ఉంగుటూరు), న్యూస్‌టుడే:** నారాయణపురం జాతీయ రహదారి కూడలిలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో భాజపా మహిళా మోర్చ జాతీయ కార్యదర్శి శరణాల మాలతీ రాణి, తాడేపల్లి గూడెం స్పెషల్ జుడిషియల్ సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ బొమ్మిడి అప్పారావు, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బొడ్డేపల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

**నారాయణపురం (ఉంగుటూరు), న్యూస్‌టుడే:** స్థానిక శ్రీ అరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చింతలపాటి వరప్రసాద మూర్తిరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం స్పెషల్ జుడిషియల్ సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ బొమ్మిడి అప్పారావు, కళాశాల సీపీడీసీ కార్యదర్శి సీతారామాంజనేయ రాజు మాట్లాడారు. విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యుడు డా.బి.వి.తిరుపణ్యం, ఒలింపిక్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిరెడ్డి సత్యనారాయణ, అల్లూరి బుచ్చిరాజు అధ్యాపకులు పాల్గొన్నారు.

**నిడమర్రు, న్యూస్‌టుడే:** . పెదనింద్రకొలను, పత్తేపురం, గ్రామాల్లో మూర్తిరాజు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పెద నింద్రకొలనులో జరిగిన కార్యక్రమంలో మానవతా సంస్థ జిల్లా అధ్యక్షుడు సాగిరాజు జానకిరామ రాజు సొసైటీ అధ్యక్షుడు చినిమిల్లి శ్రీనివాస రావు, మాజీ అధ్యక్షుడు వేగేశ్న వెంకట సుబ్బ రాజు, రైతు సంఘం నాయకుడు అల్లాడి అబ్బులు, వైకాపా నాయకులు, ఉదిసే రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.




గరగలతో నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు



పత్తేపురం ఉన్నత పాఠశాలలో ..



జాతీయ రహదారి కూడలిలో మూర్తిరాజుకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

Date : 17/12/2019 EditionName : ANDHRA PRADESH( WEST GODAVARI, UNGUTURU ) PageNo : 05